పార్టీ బలోపేతానికి కార్యకర్తల పాత్ర కీలకం

- విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, నవంబర్ 6: మదీనగూడ విలేజ్‌ను ఎంతగానో అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదించినట్లయితే మరింత అభివృద్ధి చేస్తానని స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని గంగారం, హుడా కాలనీ, సుభాష్ చంద్రబోస్‌నగర్ కాలనీలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు సోమవారం పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విప్ గాంధీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా.. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, మదీనగూడ విలేజ్, గంగారం, సుభాష్‌చంద్రబోస్ నగర్‌ను ఎంతగానో అభివృద్ధి చేసి సీసీ రోడ్లతో పాటు యూజీడీ పనులను పూర్తి స్థాయిలో పునరుద్ధరణ చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కార్యకర్తలే శ్రీ రామ రక్ష అని అన్నారు. యువత బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులవుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారన్నారు. పార్టీకి నాయకులు, కార్యకర్తలే బలమని, పార్టీని బలోపేతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని చెప్పారు. శేరిలింగంపల్లిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఖాళీ అయ్యాయని అన్నారు. ప్రతి ఒకరు బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిలా పనిచేయాలన్నారు. ప్రతి ఒకరు కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చూడాలన్నారు. అనంతరం హఫీజ్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శాంతి నగర్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ చేరడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

● **మియాపూర్ :** అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ విజయ ఢంకా మోగిస్తుందని విప్ అరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ న్యూ కాలనీలో నల్ల పోచమ్మ దేవాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో పాటు పార్టీ శ్రేణులతో సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం విప్ గాంధీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

విప్ గాంధీకి మద్దతుగా విస్తృత ప్రచారం..

వివేకానందనగర్ డివిజన్‌లో నిర్వహించిన ప్రచారంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

మియాపూర్, నవంబర్ 6 : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ అరెకపూడి గాంధీకి మద్దతుగా డివిజన్‌లలో కార్పొరేటర్లు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, వివేకానందనగర్ డివిజన్‌లో కార్పొరేటరు మాధవరం రోజాదేవి, హైదర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి తమ డివిజన్‌లలో ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ గడచిన తొమ్మిదేండ్లలో విప్ గాంధీ చేసిన అభివృద్ధిపై అవగాహన కల్పిస్తూ ఓటర్ల మద్దతును కూడగడుతున్నారు. కాగా ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలలో విశేష ఆదరణ ఉన్నదని, సీఎం కేసీఆర్‌కు, విప్ గాంధీకి తమ మద్దతును తెలుపుతామని ఓటర్లు ముక్త కంఠంతో చెబుతున్నట్లు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు.

నలగండ్ల గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ పార్టీ శ్రేణులతో ప్రచారం నిర్వహిస్తున్న గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి ..

కొండాపూర్ : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని చూసి ఓటెయ్యాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి మద్దతుగా ఆమె సోమవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, వెంకట్‌రెడ్డి, రజినికాంత్, శ్రీకాంత్, రాజశేఖర్, భవాని, యశ్వంత్, అవినాశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొరుతూ సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నలగండ్ల గ్రామంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ప్రచారం నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు చెన్నంరాజు ముదిరాజ్, జంగయ్య యాదవ్, సతీష్ ముదిరాజ్, దారుగుపల్లి నరేశ్, శంకరి రాజు ముదిరాజ్, మహిళా నాయకులు అంజమ్మ, బాలమణి, నీరజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మియాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

హైదర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు ప్రచారం

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రచారంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మంజులరెడ్డి

ఐదు నామినేషన్లు దాఖలు

మియాపూర్, నవంబర్ 6 : శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసన సభ సభ్యత్వానికి నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగుతున్నది. ఇందులో భాగంగా సోమవారం నాలుగో రోజున అయిదు నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో ఎంసీపీఐ(యు) తరపున తుడుం అనీల్‌కుమార్ , ఇందిరా ప్రజా బంధన్ పార్టీ తరపున సలాడీ దు ప్రసాద్, స్వతంత్ర అభ్యర్థులుగా గంజి వాసు, జవ్వా ఫణి కుమార్ , సయ్యద్ సాబేర్‌లు తమ నామినేషన్లను ఆర్‌వోకు అందించారు.

వేంకటేశ్వరుడికి లక్ష కుంకుమార్చన

లక్ష కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

కొండాపూర్, నవంబర్ 6 : చందానగర్‌లోని విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం నుంచే పూజలు ప్రారంభమయ్యాయి. అష్టోత్తర శత కలశాభిషేకం, సామూహిక లక్ష కుంకుమార్చనల అనంతరం హారతి, తీర్థ ప్రసాములు భక్తులకు అందజేశారు. సాయంత్రం వేళ స్వామి ఐశ్వర్యప్రాప్తికి ఐశ్వర్య లక్ష్మీ హోమం, మహాదాశీర్వచనము సింహ వాహన సేవలను వైభవంగా నిర్వహించారు.

మహిళ అదృశ్యం

అలివేలు (ఫైల్)

బాలానగర్, నవంబర్ 6 : మానసిక స్థితి సరిగ్గాలేని ఓ మహిళ ఇంటినుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఈ సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌కు చెందిన గుంటి అలివేలుకు మతిస్థిమితం సరిగా ఉండడం లేదు. రోజు మాదిరిగానే శనివారం తన కుమారుడు గుంటి కుర్మయ్య పనికి వెళ్లిన తర్వాత అలివేలు ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అలివేలును బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో తెలిసిన వారు గుర్తుపట్టి ఆమె కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెప్పారు. వెంటనే వారు నర్సాపూర్ చౌరస్తాకు వచ్చి చూడగా కన్పించలేదు. చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పీఎఫ్ మాథ్యూస్‌కు వోవి విజయన్ పురస్కారం

బాలానగర్, నవంబర్ 6 : ఫిరోజ్‌గూడలోని నవీన సాంస్కారిక కళా కేంద్రం (ఎన్ఎస్‌కేకే) హైస్కూలు వోవి విజయన్ పురస్కారం ప్రదాన కార్యక్రమం జరిగింది. సోమవారం ఎన్ఎస్‌కేకే హైస్కూలు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కేరళ సాహిత్యంలో ప్రతిభ కనబరుస్తున్న వారికి ప్రతియేటా స్కూలు నిర్వాహకులు పురస్కారాలా ప్రదానం చేపడుతారు. ఈ యేడాది లఘుచిత్ర రచయిత పీఎఫ్ మాథ్యూస్‌కు అందజేశారు. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, రచయిత దామోదర్ మౌజో, ఎన్ఎస్‌కేకే చైర్మన్ ఎంఎం థామస్‌ల చేతుల మీదుగా మాథ్యూస్ అవార్డు అందుకున్నారు. అవార్డుతో పాటు ఆయనకు రూ.50ల నగదు పురస్కారం, ట్రోఫీ, అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మళయాల పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌కేకే స్కూలు నిర్వహణ కమిటీ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత చూపు బీఆర్ఎస్ వైపు..

: మియాపూర్ డివిజన్ న్యూ కాలనీ, మక్త మహబూబ్‌పేట్, పీఏ నగర్‌లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో డివిజన్‌లో ఎన్నికల కార్యాలయంలో సోమవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. యువత చూపు బీఆర్ఎస్ వైపు ఉన్నదని, ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజలలో ఎనలేని విశ్వాసం నెలకొన్నదన్నారు. అధిక మెజార్టీతో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యమని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు.

– మియాపూర్, నవంబర్ 6